keratam.in
www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
గురువారం, 10 నవంబర్ 2022
పేజీలు : 08

# నేడు జిల్లాలో పొంగులేటి పర్యటన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పెనుబల్లి మండలంలోని గణేశ్ పాడు గ్రామంలో జరిగే అయ్యప్ప పడిపూజలో, కల్లూరు మండలంలోని కల్లూరు పట్టణంలో జరిగే అయ్యప్ప పడిపూజలో పాల్గొంటారన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఖమ్మంలో కలకలం

# ఈడీ, ఐటీ దాడులు

- ఖమ్మంలో పలు చోట్ల ఈడీ, ఐటీ దాడులు
- బిలీఫ్ ,రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ ,డాక్టర్ గుర్నాథరావు ఆస్పత్రులే లక్ష్యంగా దాడులు
- ఖమ్మం ,కరీంనగర్ తో సహా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఈడీ, ఐటీ దాడులు!
- 30 బృందాలతో తెలంగాణలో ఈడీ, ఐటీ ముమ్మర దాడులు
- బిలీఫ్ ఆసుపత్రిలో ఫైళ్లు అన్ని బయటకి విసిరేసినట్లు ప్రచారం
- కొన్నిటిని ఇతర ప్రాంతాలకు తరలించారని సమాచారం
- భారీగా అక్రమాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బుధవారం ఖమ్మం నగరంలోని పలు ప్రయివేటు ఆస్పత్రులే టార్గెట్‌గా ఐటీ, ఈడీదాడులు జరగడంతో నగరంలోని ప్రముఖ వ్యాపారులు, కార్పొరేట్ స్థాయి ఆస్పత్రుల యజమానుల్లో అలజడి చెలరేగింది. కాగా రాష్ట్రంలోని హైదరాబాద్, కరీంనగర్లోని గ్రానైట్ వ్యాపారుల ఇళ్లు, ఆఫీసుల్లో సోదాలు జరిగాయి. ఫెమా నిబంధనలు ఉల్లంఘించినట్టు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి ఈడీ, ఐటీ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం 150మందికి పైగా ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు ముందుగానే ఎంచుకున్న ప్రాంతాలకు అత్యంత గోప్యంగా వెళ్లారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం నగరంలోని బిలీఫ్ హాస్పిటల్‌కు వచ్చిన అధికారులు అక్కడ ఉన్న సిబ్బందిని ఎవరు ఎటు కదలవద్దని ఎక్కడ వారు అక్కడే ఉండాలని ఆదేశించారు. తాము ఐటీ, ఈడీ దర్యాప్తు సంస్థలనుంచి వచ్చామని గుర్తింపు కార్డులు చూపించారు. ఈ లోగానే ఎలర్ట్ అయిన బిలీఫ్ ఆస్పత్రి యాజమాన్యం తమ ఆసుపత్రులలో ఉన్న ముఖ్యమైన ఫైళ్లను ఇతర ప్రాంతాలకు తరలించారని సమాచారం. అనేక ఆసుపత్రులు ఐటీ శాఖకు వాళ్లకు వస్తున్నా ఆదాయానికి కడుతున్న ఐటీ కి పొంతన లేకుండా ఉంటుందని వీరు ఫెమా నిబంధనలు ఉల్లంగిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. ప్రధానంగా బిలీఫ్ ఆసుపత్రి యాజమాన్యం ఇటీవల మునుగోడు ఎన్నికల్లో ఒక పార్టీకి అనుకూలంగా బస్తాల కొద్దీ డబ్బు తరలించారని ఈ విషయాలు సెంట్రల్ ఇంటలిజెన్స్ ద్వారా తెలుసుకున్న ఈడీ, ఐటీ లు వారి లావాదేవీలు కడుతున్న ఇన్ కంటాక్స్‌కు సంబంధం లేదని అందువల్లనే కేంద్ర దర్యాప్తు సంస్థలకు అందిన సమాచారం మేరకు దాడులు జరిగాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఖమ్మం వైరా రోడ్ లోని బిలీఫ్, రోహిత్ ఆసుపత్రులు పక్కపక్కనే ఉండగా గుర్నాథ్ రావుకు చెందిన శ్రీరామ్ కిడ్నీ సెంటర్ పాత బస్సు స్టాండ్ సమీపంలో ఉంది. ఈ ఆసుపత్రులకు విఫరీత ఆదాయం ఉన్న అందుకు తగ్గట్లు ఐటీ చెల్లించకుండా డబ్బులను ఇతర ఆదాయాలను గుడపెడుతున్నారని ఖమ్మం చుట్టూ పక్కల విలువైన భూములను కొనుగోలు చేశారని అన్ని ఆధారాలతోనే వారిపై ఐటీ, ఈడీ దాడులు జరిగాయని అనుకుంటున్నారు. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), ఐటీ శాఖలు తెలంగాణలో దూకుడు పెంచాయి. బుధవారం రాష్ట్రంలోని పలు చోట్ల ఈడీ, ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వివిధ కేసుల నిమిత్తం ఈడీ అధికారుల బృందాలు ఈ ఉదయమే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్నాయి. దాదాపు 30 బృందాలు హైదరాబాద్ తో పాటు ఖమ్మం కరీంనగర్ లో సోదాలు నిర్వహిస్తున్నారు.

## టీఎన్జీవో నేత

# అఫ్జల్ హసన్ ఔదార్యం

### అనారోగ్యంతో ఉన్న జర్నలిస్టుకు ఆర్థిక సాయం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ జర్నలిస్టుకు రూ. 10 వేల ఆర్థిక సాయం చేసి టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. కె. అఫ్జల్ హసన్ ఔదార్యం చాటుకున్నారు. ఖమ్మం నగరానికి చెందిన పేరబోయిన తిరుపతిరావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వైద్యులు ఆయనకు ఆపరేషన్ అవసరం అని చెప్పడంతో ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాన్ని టీయూడబ్ల్యూజే జిల్లా నాయకత్వం పలువురు ప్రముఖుల దృష్టికి తీసుకెళ్లింది. టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ మానవతా హృదయంతో స్పందించి.. ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చారు. బుధవారం ఖానాపురం లోని బాధిత జర్నలిస్ట్ తిరుపతిరావు ఇంటికి వెళ్లి ఈ ఆర్థిక సాయాన్ని అందజేసి, ధైర్యంగా ఉండాలని భరోసా నిచ్చి, తొందరలోనే కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్, సహాయ కార్యదర్శి వెన్నబోయిన సాంబశివరావు, చిర్ర రవి, షమీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కుటుంబానికి అండగా నిలిచిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులకు, టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్‌కు జర్నలిస్టు తిరుపతిరావు తన కృతజ్ఞతలు తెలిపారు.

## కబడ్డీ పోటీలు

# ప్రారంభించిన ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నేటి పరిస్థితుల్లో యువతకు క్రీడలు ఎంతో అవసరమని టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా గుద్దేటి విక్రమ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఎంపీ నామ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం శారీరక శ్రమను చేయాలన్నారు. ఈ సందర్భంగా నామ క్రీడాకారులతో కరచాలనం చేసి, పరిచయం చేసుకున్నారు. అనంతరం గ్రూప్ ఫొటోస్ దిగారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ధనలక్ష్మి, సర్పంచ్ దండా పుల్లయ్య, పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, ఎంపిపి వజ్జా రమ్య, మంకెన వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత సత్యనారాయణ, రామకృష్ణ, పార్టీ స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికు హక్కులను హారిస్తున్న మోదీ



**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకువత్తాసు పలుకుతూ కార్మిక హక్కులను హరిస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ ధ్వజమెత్తారు. శివాయిగూడెం లో జరిగిన కార్మిక మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ రోజువారీ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సామాజిక భద్రతను కల్పించడంలో మోదీ సర్కారు వైఫల్యం చెందిందన్నారు. అస్తవ్యస్త పాలన కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజకీయం చేస్తున్నాయని, బ్రిటీష్ తరహాలో విభజించు పాలించు విధానాన్ని అవలంబిస్తు న్నాయన్నారు. కార్మికులకు నష్టదాయకమైన కార్మిక చట్టాల క్రోడీకరణకు వ్యతిరేకము గా పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్మికుల భద్రతకు కేంద్రం ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. కార్మికుల వేతనాలు, ఆరోగ్య భద్రతపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, కర్షకులు కష్టాల్లోఉండగా.. ఎ ా రి గ ి ం రి ం చి పట్టించుకోవాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు గావ్యవహరి స్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, జిల్లా నాయకులు వెంకన్న, మండల నాయకులు నరేష్, కుమార్ ,నాగులు, మంగమ్మ, రహీం, ఉదయ్ కుమార్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నామ పరామర్శలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టీఆర్ఎస్ లోక్సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధూరం ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ ఖమ్మం కార్పొరేషన్, ఖమ్మం రూరల్, కూనుమంచి, నేలకొండపల్లి తదితర మండలాల్లో విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. కూనుమంచి మండలం కేశవాపురం గ్రామంలో తాళ్లూరి వెంకటేశ్వర్లు, సీతయ్య, జీళ్ళచెరువు లో గోపె లక్ష్మయ్య కుటుంబ సభ్యులను రాజేశ్వరపురం లో ఆకుతోట ఆనంతలక్ష్మీ కుటుంబాన్ని కొత్తూరు లో వజ్ర వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, నేలకొండపల్లి లో నర్పంచ్ రాయపూడి నవీన్ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఇంకా ఖమ్మం రూరల్ మండలం కైకొండాయిగూడెంలో ఆళ్ల వెంకటేశ్వరరావు, దానావాయిగూడెంలో టీవీ రమణ, తీర్థాలలో తేజావత్ పాప, మాలోత్ మదార్, ముత్తగూడెంలో వెలిశెట్టి చెన్నయ్య, మాజీ సర్పంచ్ కొచ్చెర్ల లాలయ్య కుటంబాలతో పాటు, చింతపల్లిలో తోట జగన్, గుదిమళ్లలో పల్లా కోటేశ్వరరావు ఖమ్మంలో కనకమేడల గోపాలకృష్ణమూర్తి కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. ఈ సందర్భంగా నామ మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మి, దండా పుల్లయ్య, ఎంపిపి వజ్జా లక్ష్మీ నెల్లూరి భద్రయ్య, మంకెన వెంకటేశ్వర్లు. పార్టీ నాయకులు వీరవల్లి వెంకన్న, మలీదు మెంకన్న, తాళ్లూరి నృజన్, ఊడుగు వెంకటేశ్వర్లు అన్మూల శ్రీను, కొండా నత్యం, బి. రాజేష్ వజ్జా శ్రీను, రాఘువులు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ నంబూరి శాంత సత్యనారాయణ, నూరపనేని రామకృష్ణ, రాయపూడి నవీన్ ఉన్నం బ్రహ్మయ్య, నంబూరి నత్యం, కడియాల శ్రీనివాసరావు, రామబ్రహ్మం, వి. రవి ఎంపీటీసీ బొందయ్య, వెంకట రమణ జక్కుల లక్ష్మయ్య, అనంతరం ఖమ్మంలో భవాని ఆర్థో పెడిక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ నేత ఇంటూరి శేఖర్ తండ్రి ఇంటూరి వెంకటేశ్వర్లు ను నామ గారు పరామర్శించి, ఇంటూరి శేఖర్ ను చికిత్స వివరాలు అడిగి తెలుసు కున్నారు. తర్వాత అక్కడే చికిత్స పొందుతున్న కొంతమంది రోగుల ను కూడా ఎంపీ నామ పరామర్శించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఖమ్మంలోని హరితా గార్డెన్ కు వెళ్లి అత్తులూరి రాజేష్ తల్లి కృష్ణకుమారి గారి పెద్ద కర్మకు హాజరయ్యారు. ఈసందర్భంగా రాజేష్ కుటుంబ సభ్యులను వివిధ పార్టీలు నాయకులను కలుసుకొని మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తాచాటిన

# మమత హాస్పిటల్ విద్యార్థులు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

హైదరాబాద్ లోని అపోలో మెడికల్ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెస్టో ఖమ్మం మమత మెడికల్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. నవంబరు ఒకటి నుంచి ఆరోతేదీ వరకూ జరిగిన ఈ ఫెస్ట్ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి పోటీలను నిర్వహించారు. గర్ల్స్ వాలీబాల్, బాయ్స్ బ్యాడ్మింటన్, షార్ట్పుట్, సోలో డ్యాన్స్లో మమత మెడికల్ కళాశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. అనేక ఈవెంట్లలో మమత విద్యార్థులు తమ ప్రతిభ చూపి ద్వితీయ, తృతీయ స్థానాలను సాధిం చారు. స్టేట్ మీట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మమత సంస్థల ఫౌండర్ పువ్వాడ నాగేశ్వరరావు, ఛైర్మన్ పువ్వాడ అజయ్కుమార్, కార్యదర్శి పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్ డాక్టర్ నరేన్ తదితరులు అభినందించి జ్ఞాపికలు అందజేశారు. పిడి జి. శివరామకృష్ణ, కోచ్ పి. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.









## సీస్టార్ సంకల్ప ఆస్పత్రిలో

# అరుదైన వైద్యసేవలు

### ప్రముఖ వైద్య నిపుణులు డా.గంగరాజు వెల్లడి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఓ మహిళ మూత్రాశయంలో ప్రాణాంతకమైన మూడు కేజీల కణితిని తొలగించి అరుదైన ఘనతను సాధించారు. సంకల్ప సి స్టార్ ఆసుపత్రిలో నిర్వహించిన శస్త్ర చికిత్స గురించి వైద్యులు వివరించారు. బుధవారం నగరంలోని సంకల్ప సి స్టార్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ బండ్ల వీరేశ్వర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ గంగరాజు మాట్లాడారు. ఖమ్మంజిల్లా కారేపల్లి మండలం రావోజీ తండాకు చెందిన గుగులోత్ బద్రి (45)కు మూత్రాశయంలో చిన్న చిన్న కణితిలు ఏర్పడ్డాయి. సుమారు 18 ఏళ్ల క్రితం ఆ కణితిలను పరీక్షలకు పంపించగా క్యాన్సర్ కణితిలని చెప్పడంతో మిన్నకున్నారు. 18 ఏళ్ల తర్వాత ఆ కణితి ఇంతింతగా పెరుగుతూ వచ్చింది. రెండు కిడ్నీలు పాడైపోవడం, మూత్రంలో రక్తం పడుతుండడంతో తీవ్ర ఇబ్బందులతో ఇటీవల హైదరాబాద్, ఇతర ప్రాంతాలలోని ఆసుపత్రులలో వైద్య సేవలను పొందారు. ఎక్కడ కూడా ఆమెకు ఆపరేషన్ చేసేందుకు వైద్యులు ముందుకు రాలేదు. వైద్యులు కలిసి ఎనిమిది గంటల పాటు శ్రమించి ఆ మహిళ మూత్రాశయానికి ఆపరేషన్ చేశారు. మూడు కేజీల కణితిని మూత్రాశయం నుంచి తొలగించారు. అయితే మూత్రాశయాన్ని సులువుగా తొలగించే ఆస్కారం ఉంటుంది. కానీ దానికి ఏమాత్రం ప్రమాదం లేకుండా విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించడం గర్వకారణమని వైద్యులు తెలిపారు. ఆమె పూర్తిగా కోలుకున్నాక ఇంటికి పంపించినట్లు వైద్యులు అనిల్రెడ్డి తెలిపారు. విలేకరుల సమావేశంలో వైద్యులు అనిల్రెడ్డి, కొంగర రాకేష్, చైతన్య, రవికుమార్, మానస పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ

# వైద్య శిబిరానికి విశేష స్పందన

ఖమ్మం బ్యూరో, నవంబర్5, కెరటం న్యూస్

కూసుమంచి మండలంలోని మల్లెపల్లి గ్రామంలో సోమవారం నుండి నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని ఐఎంఎ జిల్లా అధ్యక్షులు, వైద్య శిబిరం నిర్వాహకులు డాక్టర్ భాగం కిషన్ రావు తెలిపారు. బుధవారం మల్లెపల్లి గ్రామంలో భాగం రంగయ్య మెమోరియల్ పాలీ క్లినిక్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జాతీయ జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా (నవంబరు 7 నుండి 10 వ తేదీ వరకు) మల్లెపల్లి గ్రామంలో 4 రోజుల పాటు 25 నుండి 65 సంవత్సరాల వయస్సు గల మహిళ గర్భాశయ క్యాన్సర్ కు స్క్రీనింగ్ పరీక్ష రోగ నిర్ధారణ కోసం ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఈ శిబిరంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలాల నుండి పలు గ్రామాల మహిళలు సోమవారం, మంగళవారం రెండు రోజులలో 170 మంది పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకోవడం జరిగిందని అన్నారు. బుధవారం మరో 100 మందికి వైద్య సేవలు అందజేయడం జరిగిందని వివరించారు. చివరి రోజు గురువారం ముగింపు సందర్భంగా మరో 150 మంది వరకు ఈ సేవల ప్రయోజనం పొందే అవకాశం ఉందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రాథమికంగా రోగ లక్షణాలు ఉన్న మహిళలకు ఉచితంగా మందులు ఇవ్వటం జరిగిందని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో అమెరికా దేశానికి చెందిన వైద్య నిపుణులు డాఎం బార్బరా బన్సన్, డా? కారోల్ హౌబాచ్, డా? లోయి సాయూర్, డా? మెలిస్సా మెస్సెల్, డా? నమత కడియాల తో పాటు మన దేశానికి చెందిన వైద్య నిపుణులు డాక్టర్ విజయ డాక్టర్ నైమిషా, డాక్టర్ విజయ దుర్గ తదితరుల పర్యవేక్షణలో నిర్వహించటం జరిగిందని అన్నారు. ఈ శిబిరాన్ని అమెరికా దేశానికి చెందిన పింక్ యూఎస్ఏ, ఖమ్మం మమత జెనరల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా శ్రీనివాస్, ఏఎంఎం పద్మ, అనిత, ఆశా వర్కర్లు ఆదిలక్ష్మి, కుమారి, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



చదవండి సంచలన డిజిటల్ దినపత్రిక కెరటం న్యూస్

# ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలని నిలిపివేయాలి : ఏవీఎస్పీ, ఏ.ఎస్పీ



**దుమ్ముగూడెం, నవంబర్ 9, కెరటం న్యూస్**

మండలంలో అనేక చోట్ల 1/70 చట్టానికి విరుద్ధంగా కొందరు గిరిజనేతరులు యథేచ్ఛగా అక్రమ షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ అక్రమ నిర్మాణాలను తక్షణం నిలిపివేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎల్ టి ఆర్ కేసులు నమోదు చెయ్యాలని ఏఎస్పీ డివిజన్ అధ్యక్షులు సొంది మల్లుదొర అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దుమ్ముగూడెం తాశిల్దార్ చంద్రశేఖర్ కి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లక్ష్మీనగరం ప్రధాన సెంటర్లలో పెదనల్లబల్లి గ్రామంలో గల రైస్ మిల్లు పక్కనగల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఏజన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు 1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా చట్టాన్ని కాపాడవలసిన రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఏజన్సీ రిజర్వేషన్ల తో గెలిచిన ప్రజాప్రతినిదులు కళ్ళముందే అక్రమనిర్మాణాలు జయుగుతున్నా పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు చట్టాలను కాపాడ కాపాడవలసిన అధికారులు ప్రజాప్రతినిదులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతోనే ఈ విదంగా ప్రభుత్వ స్థలాలలో చట్టానికి వ్యతిరేకంగా స్వార్థపర కొందరు గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నారని అన్నారు. అధికారులు వెంటనే తమ పిర్యాదు పై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో అక్రమ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

### రివ్యూ పిటిషన్ వేసిన ఏకయిక సంఘం ఏ టి ఏ:

# రాష్ట్ర కార్యదర్శి సోయం హనుమంతరావు



**దుమ్ముగూడెం నవంబర్9, కెరటం న్యూస్:**

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ 11 వ ఆవిర్భావ దినోత్సవం ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రం లక్ష్మీ నగరం సెంటర్ లో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల శాఖ అధ్యక్షులు వాసం ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏ టి ఏ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏ టి ఏ రాష్ట్ర కార్యదర్శి సోయం హనుమంతరావు పాల్గొని సంఘం జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావము నుండి అనేక ఉద్యమాలు, పోరాటాలుచేసి ఆదివాసి ఉపాధ్యాయులకు ఏజెన్సీ ప్రాంతంలో 100% ప్రమోషన్లను సాధించిందని, ఇతర ప్రభుత్వ శాఖలలో ఖాళీ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు, ఆదివాసి ఉపాధ్యాయులకు ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటూ ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం చూపిస్తుందని తెలియజేశారు, జీవో ఎంఎస్ నెంబర్ 3 రక్షణ కొరకు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసిన ఏకైక సంఘం ఏ టి ఏ అని తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ 3ని చట్టం చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ లో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి పాఠశాలకు స్కావెంజర్లను నియమించాలని, ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్ చేనట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ మండల గౌరవ అధ్యక్షులు అపక శంకర్, ఏయస్ పి డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, ఏటిఏ మండల ప్రధాన కార్యదర్శి పూనెం రమేష్, నాయకులు మట్ట వెంకటేశ్వర్లు, కుంజా రవికుమార్, జగిడి వెంకటేశ్వర్లు, తెల్లం రామక్రిష్ణ, మచ్చ బాబు రావు, మండారి నరేష్, పి.మధుబాబు, కారం శ్రీను, కుర్సం వినోద్ బాబు, ధర్మయ్య పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులను విమర్శించే అర్హత మతోన్మాదులకు లేదు

### బలం లేని కమ్యూనిస్టులంటే భయమెందుకు శ్రీధర్ రెడ్డి...సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా




**భద్రాచలం కెరటం న్యూస్**

ఇటీవల జరిగిన మునుగోడు ఎన్నికలలో కమ్యూనిస్టులు తెరాస కు మద్దతు ఇవ్వటంపై బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి కమ్యూనిస్టులను చులకన చేసిన ఆరోపణ ను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తప్పు పట్టారు. మునుగోడు ఎన్నికలలో కమ్యూనిస్టులు సైందవ పాత్ర అని శ్రీధర్ రెడ్డి విమర్శించడం సోచనీయమన్నారు. కానీ బిజెపి లా కమ్యూనిస్టులు శిఖండి పాత్ర పోషించలేదని, ధర్మంకోసం, న్యాయంకోసం సత్యహరిశంద్రుని త్యాగ పూరిత పాత్ర పోషించారని బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి తెలుసుకోవాలని హితవు పలికారు. 2023 ప్రజా సంక్షేమ కురుక్షేత్ర సంగ్రామ ఎన్నికలలో కమ్యూనిస్టులు నిలవరని కించ పరిచే శ్రీధర్ రెడ్డికి కమ్యూనిస్టులంటే భయమెందుకని ప్రశ్నించారు. అత్యాశతో అర్రులు చాస్తున్న బిజెపి కుట్రలను తెలంగాణ ప్రజలు విశ్వసించరనీ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. అయోధ్య రాముని పేరుతో రాజకీయం చేయడానికి ఇది దక్షణ భారత అయోధ్య అని, రాముని పేరుతో రాజకీయం చేడానికి ఇదీ దక్షిణ అయోధ్య లో కొలువై ఉన్న భద్రాద్రి లౌకిక రాముడు ఉన్న ప్రదేశం అని అన్నారు. తెలంగాణ ప్రజలు మత రాజకీయాలను విశ్వశించరని అన్నారు. ప్రజలకు ఉన్న మత విశ్వాసాలను ఆసరా చేసుకొని మతోన్మాద రాజకీయాలు చేస్తామంటే ఒప్పుకునేది లేదని అన్నారు. బిజెపి మతోన్మాద రాజకీయాలను ఓడించటం కమ్యూనిస్టుల విధి అన్నారు. దేశ లౌకిక, ప్రజాస్వామ్య పరరక్షణకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే కమ్యూనిస్టుల కర్తవ్యమని అన్నారు. బిజెపి రెండో సారి అధికారం లోకి వచ్చిన తర్వాత దేశ సార్వభౌమాధికారానికి, భారత రాజ్యాంగం స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బి.వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నరసారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు గంగ, నాదెళ్ల లీలావతి,డి లక్ష్మి, యు జ్యోతి, కుంజ శ్రీనివాస్, నకిరేకంటి నాగరాజు, కోరాడ శ్రీనివాస్, ఎం వి ఎస్ నారాయణ,బి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు..

# జక్కుల రాధసులోచన కు ఎంపీ నామ నివాళి



**ఖమ్మం, కెరటం న్యూస్**

టి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు జక్కుల వెంకటరమణ మాతృమూర్తి జక్కుల రాధసులోచన ఇటీవల అనారోగ్యంతో అకాలమరణం పొందారు. ఈ సందర్భంగా నగరంలో వెంకటరమణ నివాసానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా జక్కుల రాధసులోచన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాడ సంతాపాన్ని, సానుభూతి ని ఎంపీ నామా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ మునిసిపల్ కౌన్సిలర్, డీసీఎంఎస్ డైరెక్టర్ జక్కుల లక్ష్మయ్య, గొట్టేపర్తి శ్రీనివాస్, బాసాటి హనుమంతరావు, రేగళ్ల శేషు, జక్కుల సత్యనారాయణ, జక్కుల వెంకన్న, జక్కుల వీరు, జక్కుల రాఘవేంద్ర, రేగళ్ల రాణి, పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన దేవస్థాన భూములను కాపాడాలి



**భద్రాచలం కెరటం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి జిల్లా పురుషోత్తపట్నం లో భద్రాద్రి రామయ్య కు వున్న 917 ఎకరాల భూములను రక్షించి తీరుతామని ప్రకటించిన రాష్ట్రీయ వోనార సేన అధ్యక్షులు. గత కొన్నేళ్లుగా ఆక్రమణకు గురైన 917 ఎకరాల ఆలయ భూములపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, మరియు సుప్రీంకోర్టు న్యాయవాది కే. మల్లికార్జున మూర్తి. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిటిషన్ వేసిన పది రోజుల్లోనే ఆక్రమనలు తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినందుకు సంతోషిస్తున్నట్లు తెలిపిన న్యాయవాది. ఆక్రమణకు గురైన భూములను కాపాడి మళ్లీ ఆలయానికి అప్పగిస్తామని అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రాల వానర సేన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యాయ సేవల దినోత్సవం

**భద్రాచలం కెరటం న్యూస్**

నవంబర్ 9వ తేది న్యాయసేవల దినోత్సవం సందర్భంగా స్థానిక జ్యూడిషల్ మేజిస్ట్రేట్ మరియు చైర్మన్, ఎమ్. నీలిమ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఉప కారాగారం నందు ముద్దాయిలు కి న్యాయ సదస్సు నిర్వహించి ఉచిత న్యాయ సహాయం పై ఉన్న వెసులుబాటు ను ఎలా ఉపయోయించుకోవాలి అని సందర్భంగా తెలియపరిచారు . తదుపరి ఈ దినోత్సవ సందర్భంగా కోర్టు ప్రాంగణం లో గవర్నమెంట్ స్కూల్స్ బాలురు, బాలికలకు న్యాయ సహాయం పై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. అందులో విద్యార్థులు ఏమి అవగానా చేసుకున్న విషియాలు పైన ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జడ్జితో పాటుజైలర్ ఉపేందర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎమ్ వి.రమణ, లాయర్స్ వెంకటేశ్వర్లు, తిరుమలరావు, సంధ్య, జగదీశ్, సఖీ సెంటర్ అడ్మిన్ శు భశ్రీ, సైకో కౌన్సిలర్ రూప తదితరులు పాల్గొన్నారు.



# దళారుల మోసాలను అరికట్టాలి



**దుమ్ముగూడెం నవంబర్ 9 కెరటం న్యూస్**

దుమ్ముగూడెం మండల కేంద్రంలో మార్కెట్ యాడ్ ఏర్పాటు చేసి ప్రత్తి కొనుగోలు చేపట్టి మధ్య దళారుల మోసాలను అరికట్టాలని సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా ఏవిఎస్పీ సంఘాల నాయకులు ప్రభుత్వ అధికారులను. డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో మార్కెట్ యాడ్ ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని 7వ తేదీన కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో దరఖాస్తు ఇచ్చామని కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాచలం మార్కెట్ యాడ్ సెక్రెటరీ సురేష్ లక్ష్మీనగరం లోగల మార్కెట్ యాడ్ భవనాన్ని ఆయా ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ ప్రజా పందా డివిజన్ నాయకులు సాయన్న నాయకులు వీరభద్రం ఏ వి ఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు డివిజన్ అధ్యక్షులు మల్లు దొరలు సెక్రెటరీ సురేష్‌తో మాట్లాడుతూ అధికారుల.నిర్లక్ష్యం తో మార్కెట్ యాడ్ గోదాం నిర్మించినా ఏళ్ల తరబడి నిరూపయోనగానే వున్నదని తెలిపారు. మండలంలో అధికంగా పత్తి సాగు అవుతుంన్నందున మార్కెట్ యాడ్‌ని పునరుద్ధరించి పత్తికొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి తప్పుడు తూకాలతో రైతులను మోసాలకు గురిచేస్తున్న. దళారులను అరికట్టాలని. విజ్ఞప్తి చేశారు. లైసెన్సు లేని వ్యాపారులను అరికట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యాడ్ సెక్రెటరీ సురేష్ మాట్లాడుతూ పాత మార్కెట్ యాడ్ స్థలాన్ని శుభ్రపరిసి ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని అవసరాన్ని బట్టి సీతారాంపురంలో మిని కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో యువజన నాయకులు మీడియం శంకర్ ,రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## తాసిల్దార్ ధారా ప్రసాద్

**నేలకొండపల్లి, నవంబర్ 09, కెరటం న్యూస్**

అర్హులైన విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తాసిల్దార్ ధారా ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొత్త ఓటర్ నమోదు పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులతోపాటు ప్రజాస్వామ్యం ఓటు ప్రాధాన్యత తదితర విషయాలపై విద్యార్థులకు వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వచ్ఛమైన ప్రభుత్వాలను, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు అనేది వజ్రాయుధం లాంటిది అన్నారు. 2004, 2005 సంవత్సరాలలో జన్మించిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. కొత్త ఓటర్గా నమోదు చేసుకోవడానికి ఫారం-6 పూర్తి చేసి బూత్ లెవెల్ అధికారికి గానీ లేదా తహసిల్దార్ కార్యాలయంలో గాని ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ఎన్ శాస్త్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ఐ మాధవి, రెవెన్యూ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# నున్న వెంకటయ్య సేవలు మరువలేనివి..

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, నవంబర్ 09, కెరటం న్యూస్**

సిపిఐ(ఎం) సానుభూతిపరుడు నున్న వెంకటయ్య సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ముతాపురం గ్రామానికి చెందిన నున్న వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం సంస్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వెంకటయ్య కుటుంబమంతా అభ్యుదయ వామపక్ష భావాలతో గ్రామంలో ప్రజలను సైదాంతికంగా చైతన్యవంతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నేడు ఆయన మరణం వామపక్ష భావజాల వ్యాప్తికి, సిపిఎం అభివృద్ధికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు వై విక్రమ్, గుడవర్తి నాగేశ్వరరావు, నాయకులు ఏటుకూరి రామారావు, ఇంటూరి అశోక్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, టిఆర్ఎస్ నాయకులు గుడిమళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో పర్యటించనున్న భట్టి విక్రమార్క



**బోనకల్, కెరటం న్యూస్**

బోనకల్ మండలంలో తెలంగాణా కాంగ్రెస్ పక్షనేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క గురువారం మండలంలోని పర్యటించనున్నట్లు మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు. ఉదయం పది గంటలకు కలకోట నుంచి నారాయణపురం బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ పర్యటనలో మండల, గ్రామ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి..ఎంపీ నామా



**నేలకొండపల్లి, నవంబర్ 09, కెరటం న్యూస్**

క్రీడలు యువతలో దాగి ఉన్న ప్రతిభా సామర్థ్యాలను, నైపుణ్యాలను వెలికి తీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా గుద్దేటి విక్రమ్ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం శారీరిక శ్రమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, సర్పంచ్ దండా పుల్లయ్య, ఎంపీటీసీ జటంగి చంద్రమ్మ, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత, నాయకులు నెల్లూరి భద్రయ్య, నంబూరి సత్యనారాయణ, జటంగి వెంకటేశ్వర్లు, వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, దండా రంగయ్య, మంకెన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# నింగి నేలా మురిసేలా..

## సకినాల ఆధ్వర్యంలో అంబరాన్నంటిన రేవంత్ రెడ్డి జన్మదిన సంబరాలు

- సకినాల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఎడవల్లి కృష్ణకి ఘన స్వాగతం
- టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఇరవై కేజీల కేక్ కటింగ్..అన్నదానం
- సుమారు 700మందికి అన్నదానం
- భారీ సంఖ్యలో హాజరైన గ్రామ యువత, మహిళలు, అభిమానులు, నాయకులు





**శామ్, నవంబర్09(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మిదేవిపల్లి మండలం రేగళ్లలో కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పీసీసీ చీఫ్ రేవంత్ జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ఎడవల్లికి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో రేగళ్ల పొలిమేర నుండి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ బాణసంచాతో యువత ఉవ్వెత్తున ఎగసిపడే ఉరుకలతో ఎడవల్లికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎడవల్లి రేవంత్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన ఇరవై కేజీల కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమములో యువత, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, మహిళలు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎడవల్లి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సాధ్యమని, రేవంత్ పీసీసీగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తెలంగాణ రాష్టంలో ప్రతి జిల్లాలో పెద్ద వారి నుండి యువకుడి వరకు నూతనోత్సవం మొదలైందిని తెలిపారు. సీఎం కె.సి.ఆర్‌ని ఎదిరించే ధీరుడు, వీరుడు, మొగుడు కేవలం రేవంత్ అన్నే అని, కె.సి.ఆర్ చేస్తున్న అవనీతిని ఎండగడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అంతా తానై దిశ నిర్దేశం చేసుకుంటూ పరుగులు పెట్టిస్తున్న గొప్ప నాయకుడు రేవంత్ అన్నారు. రేవంత్ వల్ల కె.సి.ఆర్‌కి, మంత్రులకు, ప్రభుత్వ యంత్రంగానికి గుండెల్లో గుబులు మొదలైందని, రాబోవు జనరల్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలవడం తథ్యమని, ఈ గెలుపును ఎవరు ఆపలేరని ఎడవల్లి జోస్యం తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమములో సుమారు ఆరు వందల నుండి ఏడు వందల మంది మహిళలు, పిల్లలు, యువకులు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల యూవత ఓబీసీ అధ్యక్షులు బొబ్బిశెట్టి వీరబాబు, దొడ్డ శేషి కిరణ్, బొల్లం ఉదయ్ కుమార్, ఎగ్గడి సాగర్, కంటెం సాయి కుమార్, కంటెం వినయ్, డి,సాయి, యాకుబ్, డికొండ ఆనంద్, రావుల రాము, ఇరుకుల సునీల్, చిట్లూరి శ్రవణ్ కుమార్, రమణయ్య, బొర్రి సంతోష్, బింగ్గీ కమల్, ఇరుకుల దుర్గారావు ,బుచ్చిబాబు, భారీగా అభిమానులు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.





# ప్రధాని పర్యటన అడ్డుకుంటాం

- ఈనెల10,11న నిరసన కార్యక్రమాలు
- సింగరేణి ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని 2014 లో మొదటి అసెంబ్లీ తీర్మానం పంపిన ఫలితం లేదు
- గోదావరి పరివాహక బొగ్గు గనుల్లో సింగరేణియే బొగ్గు తీయాలి
- టిబిజికేస్ అధ్యక్షులు బి వెంకట్రావు
- కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు



**శామ్, నవంబర్09(కెరటం ప్రతినిధి)**

ఈనెల 12న రామగుండంలోని ఎరువుల కర్మగారాన్ని మళ్లీ ప్రారంభించేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను, టీబీజీకేఎస్‌తో పాటు అన్ని జాతీయ కార్మిక సంఘాలతో కలిసి అడ్డుకుంటమని తీర్మానం చేశామని తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం అధ్యక్షులు బి.వెంకట్రావు, జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి తెలిపారు, బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని పర్యటన నిరసిస్తూ ఈనెల 10న సింగరేణి వ్యాప్తంగా మైన్స్, ఓపెన్ కాస్టు, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపనున్నామని, అదేవిధంగా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు,సింగరేణి కార్మికులు రెయింబవళ్లు కష్టపడి సంపాదిస్తున్న సొమ్ములో రూపాయలను కేంద్ర ప్రభుత్వానికి ఇన్కమ్ టాక్స్ రూపంలో చెల్లించనున్నారని, ఇటువంటి టాక్స్ ను రద్దుచేయాలని 2014లో జరిగిన తొలి అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి తో పాటు టీబీజీకేఎస్ యూనియన్ తీర్మానం చేసి పంపించడం జరిగిందని, నేటికీ సుమారు 8 ఏళ్లయిన ఆ విషయంపై ఎటువంటి యాక్షన్ లేదన్నారు, సింగరేణి కొత్త బొగ్గు బ్లాక్ లను మంజూరు చేసి సంస్థ అభివృద్ధికి సహకరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించకుండా సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాక్ లను ప్రవేట్ పరం చేసిందని,దానిలో కోయగూడెం-3 బ్లాక్ అని తెలిపారు, సింగరేణి బొగ్గు ప్రాంతంలో ఉన్న గోదావరి ఆహాక ప్రాంతంలో ఉన్న ప్రతి బొగ్గు పెల్లను సింగరేణియే తీయడానికి అనువైన అనుమతులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని, 133 సంవత్సరాల ఘనకీర్తి కలిగిన సింగరేణికి ఇవ్వకుండా వేరే ప్రైవేట్ వారికి ఇవ్వడం సంస్థ ఘన కీర్తిని నిర్వీర్యం చేయడమేనన్నారు, వందల సంవత్సరాల నుండి ఎందరో కార్మిక నేతలు ఎన్నో ఆందోళనలు చేసి సాధించిన 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి హక్కులను కాలరాయడమే కాకుండా కార్మికులు కష్టపడి ప్రభుత్వ రంగ సంస్థలను (పరిశ్రమలను) ప్రైవేట్ వారికి అమ్మకాలు జరిపి జాతీయ సంపదను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ స్థానాలను ఎండ కట్టడానికి కార్మిక వర్గం నడుంబిగించాల న్నారు, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వారు తెలియజేశారు, ఈ సందర్భంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో దేవ వెంకటేశం, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్,రీజనల్ సెక్రెటరీ కుసాన వీరభద్రం,మల్లేష్,జే.బీమోహన్, ఈ.మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజేశ్వరరావు,నాయకులు, కార్యకర్త లు,తదితరులు పాల్గొన్నారు.